క్లుప్తంగా

గ్రూప్‌-1 ర్యాంకర్‌కు అభినందన



లక్ష్మీసాహితిని అభినందిస్తున్న నాయకులు

వైరా: గ్రూప్‌–1 పరీక్షల్లో ర్యాంకు సాధించిన వైరాకు చెందిన సంగెపు లక్ష్మీసాహితిని మంగళవారం టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు ఘనంగా సత్కరించి అభినందించారు. లక్ష్మీసాహితి ఇటీవల విడుదలైన గ్రూప్‌–1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 69వ ర్యాంకు సాధించడంతో రంగారావు ఆమెను సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాదినేని రాంనారాయణ, కట్ల శ్రీకాంత్‌, సంతోష్‌, వేదిత, సంజీవ్‌, పారు పాల్గొన్నారు.



సుస్మితను సన్మానిస్తున్న ముస్లింలు

తల్లాడ: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్‌ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత గ్రూప్‌–1 ఫలితాల్లో ఉద్యోగం సాధించగా మండల కో–ఆప్షన్‌ సభ్యులు షేక్‌ ఈసూబ్‌, సదర్‌ షేక్‌ మస్తాన్‌, నాయబ్‌ సదర్‌ షేక్‌ మెహరాజ్‌ సన్మానించారు. మజీద్‌ మౌళిసాబ్‌, నారాయణపురం సదర్‌ కమల్‌, ఖాజామియా, డాక్టర్‌ సైదా, ఖాసీం, యాకూబ్‌, నన్నేసా, బడే మియా, బాజీ నజీర్‌, షరీఫ్‌ పాషా, అక్బర్‌, అహ్మద్‌ తదితరులు పాల్గొన్నారు.

మసీద్‌ కమిటీ ఎన్నిక

కొణిజర్ల: పల్లిపాడు మదీనా మసీదు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా షేక్‌ చిన బుడెన్‌ సాహెబ్‌, సదర్‌సాబ్‌(అధ్యక్షుడు)గా షేక్‌ జానీమియా, కన్వీనర్‌గా షేక్‌ ఖాదర్‌, కో కన్వీనర్‌గా షేక్‌ ముస్తాఫా, కార్యవర్గ సభ్యులుగా షేక్‌ చాంద్‌ పాషా, అన్వర్‌, రహీమ్‌, జానిమియా, ఖాదర్‌, హకీమ్‌ కమిటీ సభ్యులుగా యాకూబ్‌ పాషా, అబ్దుల్‌ రహీమ్‌, సుల్తాన్‌, షఫీ, జాన్‌పాషా, రంజాన్‌, యాకూబ్‌, సైదా, జలీల్‌, నాగులు, తదితరులను ఎన్నుకున్నారు.

శాంతి ర్యాలీ

సత్తుపల్లిరూరల్‌: పాస్టర్‌ ప్రవీణ్‌ మృతిపై ఉన్న అనుమానాలను పరిగణలోకి తీసుకుని దర్యాప్తు చేయాలని కోరుతూ సత్తుపల్లిలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యాన మంగళవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రింగ్‌ సెంటర్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జయరాజు, రూబెన్‌, ప్రేమరాజు, కిష్టాఫర్‌, యోహాన్‌, నిరీక్షణరావు, ప్రసాదరావు, అబ్రహం, అరుణ్‌, క్రైస్తవులు పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని వందనం గ్రామానికి చెందిన ఆవుల ఆదర్శ్‌పై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన శేషుబాబు తమ ఇంటికి ఆదర్శ్‌ను ఇంటికి రావొద్దని చెప్పాడు. దీంతో పలువురికి అసభ్యకరంగా చెబుతుండడంతో ఇదేంటని ప్రశ్నిస్తే ఆయనతో పాటు తండ్రి వెంకటరత్నంను చంపుతానని ఆదర్శ్‌ బెదిరించాడు. దీంతో బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

ఉపాధి కూలీలపై మొండి వైఖరి విడనాడాలి

సత్తుపల్లిరూరల్‌: ఉపాధిహామీ కూలీలపై ప్రధాని మోదీ మొండి వైఖరి వీడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ దండు ఆదినారాయణ డిమాండ్‌ చేశారు. మంగళవారం సత్తుపల్లి మండలం బేతుపల్లి, గంగారం గ్రామాలలో జరిగిన ఉపాధిహామీ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చి దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కూలీల పొట్టకొట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం, రంజాన్‌బీ, హమీర్‌, సీతారాం, లక్ష్మి, అలివేలు, పొట్టయ్య, సత్యావతి, కృష్ణప్రసాద్‌, సీతమ్మ పాల్గొన్నారు.

నేడు సన్నబియ్యం పంపిణీ

వైరారూరల్‌: మండలంలోని వల్లాపురం గ్రామంలో గల చౌకదుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌ నాయక్‌ ప్రారంభించనున్నారు.

కల్లూరురూరల్‌: సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఎమ్మెల్యే డాక్టర్‌ రాగమయి మండలంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఎన్నో ఏళ్లుగా రేషన్‌షాపుల్లో దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండగా ఇక నుంచి సన్న బియ్యం ప్రజలకు సరఫరా చేస్తుండటంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుంది.

బస్టాండే కానీ.. బస్సులు రావు!

నిరుపయోగంగా బోనకల్‌ ఆర్టీసీ ప్రాంగణం

- చెట్లు, ముళ్లకంపతో నిండిపోయిన ఆవరణ
- వినతులు వెల్లువెత్తుతున్నా పట్టించుకోని యాజమాన్యం



అలంకారప్రాయంగా ఉన్న బోనకల్‌ బస్టాండ్‌



శిథిలావస్థకు చేరిన మరుగుదొడ్లు

బోనకల్‌: ప్రయాణికులతో కళకళలాడాల్సిన బస్టాండ్‌ యాచకులకు నిలయంగా మారి నిరుపయోగంగా మారింది. బోనకల్‌ మండలకేంద్రంలోని ఆర్టీసీ ప్రాంగణంలోకి బస్సులు రాకపోవడంతో నిరుపయోగంగా మారింది. 1988లో అప్పటి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయగా దాదాపు పదేళ్ల తర్వాత 1998న నాటికి నిర్మాణం పూర్తయి అప్పటి మంత్రి ఆలపాటి ధర్మారావు ప్రారంభించారు. మధిర, జగ్గయ్యపేట, వైరా, ఖమ్మం వెళ్లడానికి ఈ బస్టాండే కీలకంగా ఉండటంతో కొన్నేళ్లపాటు బస్టాండ్‌ ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండేది. కానీ మండల కేంద్రంలో ఆర్వోబీ బ్రిడ్జి నిర్మించడంతో బస్సుల రాకపోకలు నిలిపివేసారు. అనధికారికంగా బస్సులను నిలుపుతూ బస్టాండ్‌లోకి కారకుండా ప్రయాణికులకు ఎక్కించుకోని వెళ్తున్నారు. బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు రావడం కూడా మానేశారు.ఈ విషయంపై గ్రామస్తులు అనేకసార్లు ప్రజాప్రతినిధులకు,ఖమ్మం బస్‌డిపో అధికారులకు తెలిపినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లోకి బస్సులు రాకపోకలు జరపాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

అడవిలా మారి.. శిథిలావస్థకు..



ప్రాంగణంలో పెరిగిన ముళ్లకంప

బస్టాండ్‌ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడు ఒకటి, రెండు రోజులు బస్సులు బస్టాండ్‌కు రావడం ఆ తరువాత యధాతదంగా బస్సులు రాకపోవడం పరిపాటిగా మారింది. దీంతో బస్టాండ్‌ శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు యాచకులకు నిలయంగా మారింది. 2.20 కుంటలు విస్తీర్ణంలో ఉన్న ఈ బస్టాండ్‌ ముళ్లకంపతో, చెట్లతో నిండిపోయి అవడిని తలపిస్తోంది. మరుగుదొడ్డి శిథిలావస్థకు చేరుకోగా, బెంచీలు ధ్వంసం అవుతున్నాయి. ఇటీవల బస్టాండ్‌ ఆక్రమణకు గురవుతుందని బస్టాండ్‌ చుట్టూ రూ.40 లక్షలు రూపాయిలు వెచ్చించి ప్రహరీ నిర్మించారు. బస్టాండ్‌లోకి బస్సులు రావాలని కమిటీని ఏర్పాటు చేసుకోని అనేకసార్లు ఉన్నతాధికారులను కలిసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

అధికారులకు విన్నవించినా శూన్యం



బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. ప్రయాణికులకు నిలవ నీడ లేకుండా పోయింది. ఎన్నోసార్లు ఉన్నతాధికారులను కలిసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. హరితహారంలో భాగంగా 1,000 టేకు మొక్కలను నాటినప్పటికి సరైన పోషణ లేక చనిపోతున్నాయి.

– రావుట్ల సత్యనారాయణ, బస్టాండ్‌ కమిటీ, చైర్మన్‌

ప్రజాధనం వృథా ..



లక్షలాది రూపాయిలతో నిర్మించిన బస్టాండ్‌ నిరుపయోగంగా మారింది. బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో అది యాచకులకు నిలయంగా మారింది. బస్టాండ్‌ ఆవరణం అంతా ఖాళీగా ఉండడంతో చెత్తచెదారం పేరుకుపోయి డంపింగ్‌ యార్డులా మారి దుర్గంధం వెదజల్లుతోంది.

– జనార్దన్‌, బస్టాండ్‌ కమిటీ మెంబర్‌

సీపీఎం నాయకుల ముందస్తు అరెస్ట్‌



వైరా: పోలీసుల అదుపులో ఉన్న నాయకులు



మధిరలో..

వైరా: హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘం చేపట్టిన ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు గాను సీపీఎం నాయకులను మంగళవారంమందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు, డివిజన్‌ నాయకులు తోట నాగేశ్వరరావు, తోట కృష్ణవేణి ఉన్నారు.

మధిర: సెంట్రల్‌ యూనివర్సిటీ భూముల వేలాన్ని విరమించుకోవాలని డిమాండ్‌ చేస్తూ నిరసన తెలుపుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు సీపీఎం నాయకులు శీలం నరసింహారావు, పడకంటి మురళి అన్నారు. పట్టణానికి చెందిన సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పాపినేని రామనరసయ్య, మధు ఉన్నారు.

సత్తుపల్లి: హెచ్‌సీయూ వద్ద విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న సత్తుపల్లి సీపీఎం నాయకులను మంగళవారం సత్తుపల్లి పోలీసులు ముందస్తు అరెస్ట్‌ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కొలికపోగు సర్వేశ్వరరావు, రావుల రాజబాబు, శ్రీనివాస్‌, భాస్కర్‌ ఉన్నారు.

చింతకాని: మండలంలో అరెస్టయిన సీపీఎం నాయకుల్లో వత్సవాయి జానికిరాములు, బల్లి చిన వీరయ్య, దేశబోయిన ఉపేందర్‌, గడ్డం రమణ, మరికంటి రవి, పానుగోటి రాము ఉన్నారు.

కొణిజర్ల: మండలంలో అరెస్టయిన వారిలో సీపీఎం వైరా డివిజన్‌ కార్యదర్శి భూక్యా వీరభద్రం, నాయకులు తాళ్లపల్లి కృష్ణ, మోత్కూరి వెంకటేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, షేక్‌ అఫ్జల్‌ ఉన్నారు.

కారేపల్లి: మండలంలోని సీపీఎం నాయకులను తెల్లవారుజామునే అదుపులోకి తీసుకొని కారేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సీపీఎం మండల కార్యదర్శి కె నరేందర్‌, నాయకులు బాణోతు బన్సిలాల్‌, తలారి దేవ ప్రకాశ్‌, ముక్కా సీతారాములు, తేజావత్‌ చందర్‌ ఉన్నారు.

నేడు నిరసనలు..

తల్లాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పి ఉద్యమాలపై గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తుందని సీపీఎం సత్తుపల్లి డివిజన్‌ కార్యదర్శి శీలం సత్యానారాయణరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యూనివర్సిటీ భూములను కాపాడాలని కోరుతున్న సీపీఎం నాయకులను అరెస్ట్‌ చేయడం అప్రజాస్వామికమన్నారు. దీనికి నిరసనగా సత్తుపల్లి డివిజన్‌లో బుధవారం అన్ని మండల కేంద్రాలలో, గ్రామాలలో నిరసనలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, శీలం పకీరమ్మ, షేక్‌ మస్తాన్‌ తదితరులు పాల్గొన్నారు.

రజాకార్లకు ఎదురొడ్డి పోరాటం



మాట్లాడుతున్న హేమంతరావు

కొణిజర్ల: తొలి తెలంగాణ ఉద్యమంలో నాటి రజాకార్లకు ఎదురొడ్డి గెరిల్లా పోరాటం చేసిన గొప్ప నాయకుడు యాసా వెంకటలాలయ్య అని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని తనికెళ్లలో గ్రామ మొదటి సర్పంచ్‌ యాసా వెంకటలాలయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వెంకటలాలయ్య స్మారకస్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్‌, నాయకులు యర్రా బాబు, వెంకటేశ్వర్లు, దొండపాటి రమేష్‌, కొణపర్తి విష్ణుమూర్తి, గోపాలరావు, సత్యనారాయణ, ఏసు, ప్రసాద్‌, రంజాన్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కల్లూరురూరల్‌: మండలంలోని చెన్నూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చెన్నూరు సొసైటీ చైర్మన్‌ పాలెపు రామారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఏ గ్రేడ్‌ రకం ధాన్యం క్వింటాకు రూ.2,320, బీ గ్రేడ్‌ రూ.2,300 చెల్లిస్తున్నట్టు తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి ఎం.రూప మాట్లాడుతూ... రైతులు ధాన్యాన్ని తూర్పార వేసిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ నియమాలు పాటించాలన్నారు. చెన్నూరు సొసైటీ సీఈఓ దేవరపల్లి మురళి, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరా నిలిపివేత

ఏన్కూరు: మండల పరిధిలోని నాచారం సబ్‌ స్టేషన్‌ పరిధిలో బుధవారం విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఉమాకాంత్‌ ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ లైన్‌ మరమ్మత్తుల నిమిత్తం నాచారం, రేపల్లెవాడ, రామాతండ, బద్రుతండ, మేడేపల్లి, గంగుల నాచారం గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి 9.30 గంటలకు వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఓసీలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న పీఓ నర్సింహారావు

సత్తుపల్లిరూరల్‌: మండలంలోని కిష్టారం ఓసీలో కార్మికులకు, అధికారులకు మంగళవారం పీఓ నర్సింహారావు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్‌ రామకృష్ణ, రక్షణ అధికారి గోపి, కిషోర్‌, ప్రతినిధులు సాంబశివరావు, రాజేశ్వరరావు, వెల్ఫేర్‌ అధికారి సందీప్‌ పాల్గొన్నారు.

అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దాతలు

సత్తుపల్లిటౌన్‌: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయం, వేంసూర్‌ రోడ్‌ శ్రీ మెట్టాంజనేయ స్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామిశెట్టి నాగేశ్వరరావు,బి. వెంకట్రావు, జి.తేజస్‌ కుమార్‌, నగేష్‌ గుప్తాలు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల కృష్ణయ్య, కొప్పుల రజని తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కారేపల్లి: శ్రీ సద్గురు ఫౌండేషన్‌, శ్రీ పెద్దమ్మతల్లి సత్సంగం ఆధ్వర్యంలో కారేపల్లిలోని బస్టాండ్‌ సెంటర్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఫౌండేషన్‌ ప్రధాన కార్యదర్శి కొప్పురావూరి భాస్కరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మైలవరపు సాయిభరత్‌, యర్ర నరసింహారావు, చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వర్లు, ఆమంచి భిక్షపతి, చావడవరపు రమేష్‌, వడ్డే సాయికిరణ్‌, సురేష్‌ బూబ్‌, సత్సంగ్‌ సభ్యులు లావణ్య, కవిత, మాధవిలత, మంజుల బూబ్‌, ఊర్మిళ బూబ్‌, లలిత తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యం

రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం



సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి : రాష్ట్రంలో ధనికులకు దీటుగా పేదలకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నదే కాంగ్రెస్‌ లక్ష్యమని, అందుకే రేషన్‌ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యాన్ని అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్‌ మట్టా రాగమయి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ముత్తగూడెం, గణేషన్‌పాడు గ్రామాల్లో రేషన్‌ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదల సంక్షేమం చూసేది ఒక్క కాంగ్రెస్‌ పార్టీయేనని, ధనికులతో సమానంగా అన్నం పెట్టడానికే సీఎం ఆదేశాలతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించామన్నారు. పౌర సరఫరాల శాఖాధికారులు దళారులు రాకుండా పేదలకు సక్రమంగా సన్నబియ్యం అందేలా చూడాలని ఆ శాఖాధికారులకు సూచించారు. కాంగ్రెస్‌ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్‌ విజయ్‌కుమార్‌, కల్లూరు మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ భాగం నీరజాదేవి, వైస్‌ చైర్మన్‌ రాజబోయిన కోటేశ్వరరావు, కాంగ్రెస్‌ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కీసర శ్రీనువాసరెడ్డి, గూడూరు మాధవరెడ్డి, గోదా రాములు, బుక్కా కృష్ణవేణి, కరీముల్లా, సూరపురెడ్డి బాపిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రాత్మకంగా అమలు: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌ నాయక్‌

కారేపల్లి/ ఏన్కూరు: పేదల సంక్షేమమే కాంగ్రెస్‌ పార్టీ ధ్యేయమని, సన్నబియ్యం పంపిణీ పథకం చరిత్రలో నిలిచిపోతుందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌ అన్నారు. ఈ మేరకు కారేపల్లి మండలంలోని భాగ్యనగర్‌తండా రేషన్‌ షాపులో, ఏన్కూరు మండలపరిధిలోని జన్నారం, తిమ్మారావుపేటలో సన్నబియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సన్నబియ్యం పథకం యావత్‌ భారతదేశానికే ఆదర్శమన్నారు. కారేపల్లిలో తహసీల్దార్‌ సంపత్‌కుమార్‌, తదితరులు పాల్గొనగా ఏన్కూరులో సొసైటీ చైర్మన్‌ శెట్టిపల్లి వెంకటేశ్వరావు, నాయకులు స్వర్ణ నరేందర్‌, భూక్యలాలు, చందమామ నర్సింహారావు, కట్ట సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



బోనకల్‌లో..



ఎర్రుపాలెంలో..

చింతకాని: అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్‌ కూరపాటి అనంతరాజు తెలిపారు. మండల పరిధిలోని చిన్నమండవ, పాతర్లపాడు, రేపల్లెవాడ గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు మడుపల్లి భాస్కర్‌, కన్నెబోయిన గోపి, కూరపాటి కిషోర్‌, గోవిందరావు, కిలారు మనోహర్‌బాబు, బందెల నాగార్జున్‌, సట్టు వెంకటేశ్వర్లు, వనం చిన్నప్ప, ప్రసాద్‌రావు, పిచ్చయ్య, చాట్ల చంద్రం, పర్చగాని సతీష్‌, వెంకట్రాములు, రేషన్‌ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని రేషన్‌ దుకాణాల్లో సన్నబియ్యాన్ని కాంగ్రెస్‌ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధిర ఏఎంసీ చైర్మన్‌ బండారు నర్సింహారావు, పలువురు కాంగ్రెస్‌ నాయకులు పేదలకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల లక్ష్మణరావు, గుడేటి బాబురావు, శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్‌ గాంధీ, షేక్‌ ఇస్మాయిల్‌ తదితరులున్నారు.



ముదిగొండ: కమలాపురంలో..



చింతకానిలో..

సత్తుపల్లిరూరల్‌: సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సత్తుపల్లి మండలంలోని సదాశివునిపేట రేషన్‌ దుకాణంలో ఏఎంసీ డైరెక్టర్‌ వినుకొండ కృష్ణ ప్రారంభించారు. దుబ్బాక చందు, ఆళ్ల సత్యనారాయణ, వెంకటేష్‌, పాల్గొన్నారు.

బోనకల్‌: మండలంలోని అన్ని గ్రామాలలోని రేషన్‌ దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముష్టికుంట్ల రేషన్‌షాపులో లబ్ధిదారులకు తహసీల్దార్‌ పున్నం చందర్‌, ఆర్‌ఐ మైథిలీ బియ్యం అందజేశారు. రేషన్‌డీలర్‌ అచ్చయ్య, నాయకులు నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు, ముస్తాఫా, జానీమీయా, షేక్‌ హసన్‌, హుస్సేన్‌, దొప్ప కృష్ణ, ఖాసీంసాహెబ్‌ ఉన్నారు.



సత్తుపల్లిరూరల్‌: సదాశివునిపేటలో..

ముదిగొండ: మండలపరిధిలోని కమలాపురం, అయ్యగారిపల్లి గ్రామాల్లో మంగళవారం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. నాయకులు వల్లూరి భద్రారెడ్డి, ఆదినారాయణరెడ్డి, వాక వెంకటేశ్వరరెడ్డి, బాబురాంరెడ్డి, పందిరి అంజయ్య, మరకింటి రామయ్య, అవసాని వెంకన్న, కాసాని నరసింహారావు పాల్గొన్నారు.

మల్టీపర్పస్‌ విధానాన్ని రద్దుచేయాలి



మాట్లాడుతున్న మల్లయ్య

కల్లూరు: మల్టీపర్పస్‌ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని గ్రామపంచాయతీ వర్కర్స్‌ యూనియన్‌ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. కల్లూరులో యూనియన్‌ సమావేశం మండల అధ్యక్షుడు రాజశేఖర్‌ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ సిబ్బందికి కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, గ్రీన్‌చానల్‌తో ప్రతీ నెల 1న వేతనాలు ఇవ్వాలన్నారు. పంచాయతీ సిబ్బంది మరణిస్తే రూ.10 లక్షలు నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, యూనియన్‌ నాయకులు కంభంపాటి మహేష్‌, బానోత్‌ మంగీలాల్‌, జానపాటి మల్లేష్‌, దామాల దయాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

కోటమైసమ్మకు జలబిందెల అభిషేకం



మైసమ్మతల్లి కి జలబిందెల అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌ నాయక్‌

కారేపల్లి: మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మతల్లి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండోరోజు మంగళవారం అమ్మవారికి జలబిందెల అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌ అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కోటమైసమ్మతల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ వేణుగోపాలాచార్యులు, పర్సాట్రస్టు చైర్మన్‌ పట్టాభి రామారావు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పగడాల మోహన్‌కృష్ణ, లలిత్‌ సాయి, అన్నదాన కమిటీ కన్వీనర్‌ తాటిపల్లి సుబ్బారావు, వ్యామసాని జనార్దన్‌రావు, ఎలుగూరి మధుబాబు, గందే సురేష్‌, పుల్లూరు సతీష్‌, సైఫా రాజశేఖర్‌, చందా చక్రధర్‌, కటకం సత్యేంద్ర, తీర్థాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.